క్లుప్తంగా

ఎమ్మెల్యే ఫ్లెక్సీకి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న కాలనీవాసులు

ఖానాపూర్: పట్టణంలోని డబుల్ బెడ్రూం కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించినందుకు గాను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. తాగునీటి ఎద్దడి విషయమై ఇటీవల కాలనీలో ఎమ్మెల్యే పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు బ్లాక్‌లకు నీరు రావడం లేదని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈవిషయమై బోర్లు వేస్తానని ఇచ్చిన హామీ మేరకు రెండు రోజుల క్రితం నూతన బోర్లను వేయించారు.

మొక్కజొన్న దగ్ధం

కుంటాల: మండలంలోని లింబా(కె) శివారు ప్రాంతంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మొక్కజొన్న పంట సోమవారం దగ్ధమైంది. గ్రామానికి చెందిన రైతు ముకుంద్ గంగాధర్ పటేల్ యాసంగిలో ఎకరంన్నర మొక్కజొన్న సాగుచేశాడు. పంట కోసి నూర్పిడి చేసేందుకు ఉంచిన మొక్కజొన్న ప్రమాదవశాత్తు దగ్ధమైంది. రూ.1.20 లక్షల నష్టం వాటిల్లిందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

అగ్నిమాపక వారోత్సవాలు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు

ఖానాపూర్: పట్టణంలోని రైతు విశ్రాంతిభవనం ఆవరణలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు అగ్నిమాపక శాఖ ఇన్‌చార్జి అధికారి జావెద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజిద్, మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, కాంగ్రెస్ మండల, పట్టణ దయానంద్, రమేశ్, ఫైర్ అధికారులు ఖదీర్ ఖాన్, మహేందర్, అనిల్, వెంకటేశ్, సాయి చరణ్, శ్రీకాంత్, కృష్ణ తదితరులు ఉన్నారు.

శబరిమాత శోభాయాత్ర


పాంకల్‌లో పాల్గొన్న భక్తులు

మామడ: మండలంలోని పొంకల్ గ్రామంలో శబరిమాత ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన వీధుల్లో సోమవారం శోభాయాత్ర నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శివానందభారతిస్వామి, దేవన్న మహారాజ్, బ్రహ్మానంద సరస్వతీ, భక్తులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం


ప్రారంభిస్తున్న నాయకులు

మామడ: మండలంలోని కమల్‌కోట్ గ్రామంలో ఎన్ఆర్ డిజిటల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో విజేతకు రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ. 15వేలు అందించనున్నట్లు నిర్వాహకులు విజయ్ కుమార్‌రెడ్డి, రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో బాపురెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కోంద్ర రాజు, కరుణాకర్, నరేశ్, తిరుమల్ పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు నివాళి

- ఘనంగా అంబేడ్కర్ జయంతి
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, వక్తలు


సారంగాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి


కడెం: లక్ష్మీపూర్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్


దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

సారంగాపూర్/దిలావర్‌పూర్/భైంసాటౌన్/కడెం/తానూరు/భైంసారూరల్/లక్ష్మణచాంద/సోన్/నర్సాపూర్(జి)/ కుంటాల/బాసర/మామడ/లోకేశ్వరం/ఖానాపూర్/కుభీర్: రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్, దళిత సంఘాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సారంగాపూర్ మండలకేంద్రంలో, దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్‌లో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి..అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ గ్రామాల్లో ఆయన చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు. భైంసాలో ఎమ్మెల్యే పి.రామారావు పటేల్‌తోపాటు మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సిందే ఆనంద్‌రావు పటేల్, బీఆర్ఎస్ నాయకుడు విలాస్ గాదేవార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌చంద్రే, సంఘాల నాయకులు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు వక్తలు మాట్లాడారు. అంతకుముందు బుద్ధవిహార్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కడెం మండలం లక్ష్మీపూర్‌లో ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్..అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద గిరిజన కుటుంబానికి చెందిన తాను అంబేడ్కర్ రాజ్యాంగంలో అందించిన రిజర్వేషన్ల వల్లే ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లు తెలిపారు. ఆయన ఆశయాలు కొనసాగించాలన్నారు. తానూరు మండల కేంద్రంతోపాటు జౌలా(బి) గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడలో నడవాలన్నారు. అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ఖానాపూర్‌లోని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ప్రధాన వీధుల గుండా డీజే చప్పుళ్లతో ఊరేగింపుగా భారీ ర్యాలీ నిర్వహించారు. జెండాలు ఆవిష్కరించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాన్సన్‌నాయక్, చిన్నం సత్యం, అంకం రాజేందర్, సతీశ్, సంతోష్, రాజగంగన్న పాల్గొన్నారు.


భైంసాటౌన్: పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే పి.రామారావు పటేల్

దుబాయ్‌లో..


జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ఖానాపూర్: మండలానికి చెందిన బీజేపీ ఎన్ఆర్ఐ సెల్ నాయకుడు ముడారపు పవన్‌సాయి ఆధ్వర్యంలో దుబాయ్‌లోని జెబల్ అలీ క్యాంపు ఏరియాలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఎన్ఆర్ఐ సెల్ నాయకులు పెద్ది రవి, రాము, గణపతి, సతీశ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.


లక్ష్మణచాంద మండలం పొట్టపెల్లిలో..


బాసర మండలం కిర్గుల్ (కే) గ్రామంలో..


లోకేశ్వరంలో..


మామడ మండలం కమల్‌కోట్ గ్రామంలో..


కుంటాలలో పాల్గొన్న అంబేడ్కర్ సంఘం సభ్యులు


సోన్: న్యూవెల్మల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీఐ గోవర్ధన్‌రెడ్డి


కడెం: లక్ష్మీపూర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేశ్


తానూరులో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి


భైంసా మండలం వానల్‌పాడ్‌లో..


కుభీర్‌లో..


కడెం మండలం కన్నాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు


నర్సాపూర్(జి)లో నివాళులర్పిస్తున్న నాయకులు, గ్రామస్తులు


ఖానాపూర్: అంబేడ్కర్ జెండాలతో ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ధ్యానంతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

సారంగాపూర్: ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆదివాసీగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన పూలాజీ బాబా ధ్యానమందిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రజలు పని ఒత్తిడి కారణంగా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. అలాంటి వారికి ధ్యానమందిరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. మారుమూల గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపర్చడానికి గాను ప్రతీ తండాకు రోడ్లు వేయిస్తానని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు కాల్వ నరేశ్, నాయకులు గంగారెడ్డి, నారాయణ, వీరయ్య, విలాస్, తిరుమలచారి, శేఖర్‌గౌడ్, రాజేశ్వర్, కొరిపెల్లి రాజు, ఎల్లన్న, జాదవ్ వినోద్, సాహెబ్ రావు, భూమారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాజారెడ్డి, రవి, కేవ్లానాయక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలోని బంగల్‌పేట్‌కు చెందిన సుంకరి నరేశ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిమ్స్‌లో మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం రూ.90 వేల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, ఆకుల కార్తీక్, నాయకులు విజయ్, సాగర్ పాల్గొన్నారు.


ధ్యానమందిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

యాదవ సంఘ భవనానికి భూమి పూజ

లక్ష్మణచాంద: మండలంలోని నర్సాపూర్‌లో సోమవారం రూ.5 లక్షలతో యాదవ సంఘ భవనానికి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి భూమి పూజ చేశారు. మండల అధ్యక్షుడు చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేశ్, జీవన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వేణుగౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

పరామర్శ


సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

లోకేశ్వరం: మండలంలోని రాయాపూర్‌కాండ్లీ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల కన్వీనర్ గడ్డం సుదర్శన్‌రెడ్డి తండ్రి భోజారెడ్డి సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రామారావు పటేల్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్‌బాబు ఉన్నారు.

లక్ష్మణచాంద: లక్ష్మణచాంద డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందర్‌రెడ్డి సతీమణి పీఏసీఎస్ డైరెక్టర్ ఎర్ర సరితరెడ్డికి అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సోమవారం రఘునందన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు సురేందర్‌రెడ్డి, రాంచందర్, రాజేశ్వర్, భూమేష్, గంగాధర్, వినయ్, భాస్కర్, సాయిక్రిష్ణ ఉన్నారు.

సారంగపూర్: మండలంలోని హనుమాన్‌తండాకు చెందిన మాజీ ఎంపీపీ పవార్ శెవంతాబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అయితే ఆమె కుటుంబాన్ని, కుమారుడు పవార్ రాజేష్‌ను మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. నాయకులు దశరథ రాజేశ్వర్, ఉట్ల రాజేశ్వర్, అహ్మద్ ముక్త్యార్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభ జయప్రదం చేయాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జాన్సన్‌నాయక్

ఖానాపూర్: వరంగల్‌లో ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ పిలుపునిచ్చారు. పట్టణంతోపాటు మండలంలోని పలుచోట్ల పార్టీ వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను బహిరంగ సభ ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజగంగన్న, గౌరికార్ రాజు, పుప్పాల గజేందర్, చంద్రహాస్, ఏనుగుల రాజేశ్వర్, నసీర్, వెంకటేశ్వర్‌రావు, సుమిత్, షోయబ్, మహేందర్, ప్రశాంత్ రెడ్డి, శేఖర్, వాహబొద్దిన్, మెహరాజ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాప్రాంగణం ఇలా..
ప్రజాధనం వృథా!



భైంసాటౌన్: ఈ చిత్రంలో కనిపిస్తున్నది భైంసాలోని కిసాన్‌గల్లి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణం. కేవలం క్రీడా ప్రాంగణం పేరిట బోర్డు దర్శనమిస్తుండగా, పాఠశాల ఆవరణలో ఓ మూలన అరకొర పరికరాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవి ఆనవాళ్లు లేకుండా పోయాయి. బోర్డు పాఠశాల బయట ఇలా ఏర్పాటు చేసి మమ అనిపించారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో, పట్టణాల్లో క్రీడాకారులు, యువకులు ఆటలాడుకునేందుకు వీలుగా క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేసింది. అయితే క్షేత్రస్థాయిలో తూతూమంత్రంగా ఏర్పాటు చేసి వదిలేయడంతో అవి వినియోగంలోకి రాలేదు. దీంతో ఇటు క్రీడాకారులకు ప్రయోజనం లేకపోగా, అటు ప్రజాధనం వృథా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

- కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుర్గాభవాని

కడెం: రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చొప్పదండి దుర్గాభవాని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఎస్బీఐ కమాన్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. దేశానికి అనేక సేవలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. బీజేపీ నాయకులు మాత్రం మతపరమైన రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ మండలాధ్యక్షురాలు సురేఖ, జిల్లా నాయకురాలు గంగవ్వ, నుస్రత్ ఫాతిమా, శారద తదితరులు పాల్గొన్నారు.

'దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బీజేపీ కుట్ర'

సారంగపూర్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా రాజ్యాంగం మార్పునకు తెరలేపిందని జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమ జిల్లా కోఆర్డినేటర్, హైకోర్టు న్యాయవాది అప్సర్ యూసుఫ్ జాహీ అన్నారు. మండలంలోని స్వర్ణలో అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న అనంతరం అంబేడ్కర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఆయన రాజ్యాంగ పీఠిక, అంబేడ్కర్ చిత్రపటంతో ఇంటింటా తిరిగి రాజ్యాంగం గొప్పతనం గురించి వివరించా రు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆ యన మాట్లాడుతూ నిండు పార్లమెంటులో అమిత్‌షా అంబేడ్కర్‌ను అవమానించారని అన్నారు. ఇప్పుడు మళ్లీ బీజేపీ ఆయనపై కపటప్రేమను చూపుతుందని విమర్శించారు. ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ, మండల అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు రవికుమార్, ముత్యంరెడ్డి, సత్యపాల్‌రెడ్డి, పోతారెడ్డి, నవీన్‌రెడ్డి, రాము, వెంకటరమణారెడ్డి ఉన్నారు.


కడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న దుర్గాభవాని

రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేద్దాం

కుంటాల: రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేద్దామని మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మహేశ్ పేర్కొన్నారు. మండలంలోని సూర్యాపూర్‌లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌లో భాగంగా సోమవారం జెండావిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర పన్నుతుందని ఆరోపించారు. ఏఎంసీ డైరెక్టర్, సాయినాథ్, కమలాకర్, రాజన్న, విఠల్, రవి, భోజన్న, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

భూభారతితో రైతులకు మేలు

కుంటాల: గతంలో ధరణిలో సమస్యలు తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి పథకంతో రైతులకు మేలు జరుగుతుందని భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్ పేర్కొన్నారు. సోమవారం రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించిన కార్యక్రమంలో మాట్లాడారు. జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, ఏడీఏ వీణ, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, మాజీ చైర్మన్ లక్ష్మణ్, ఏఎంసీ డైరెక్టర్ మహిపాల్, ఏఈవోలు శ్రీనివాస్, చైతన్య, మహేందర్ పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి కృషి

రైతుల అభ్యున్నతికి తనవంతుగా కృషి చేస్తానని భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ పేర్కొన్నారు. సోమవారం కుంటాల సహకార సంఘ భవనంలో ఆయన్ను రైతులు సన్మానించారు. జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, లక్ష్మణ్, మహేందర్ పాల్గొన్నారు.